# నమస్తే హైదరాబాద్

మీ గళం.. మా కలం...!

www.namasthehyderabad.in

తెలుగు దిన పత్రిక



విలేకరులు కావలెను

నిత్యనూతనంగా వెలువడుతూ విశేష ప్రజాదరణ పొందుతున్న నమస్తే హైదరాబాద్ తెలుగు దినపత్రికకు తెలంగాణ రాష్ట్రం లోని అన్ని జిల్లా, మండల కేంద్రాల్లో విలేకరులు కావలెను


సీనియర్లకు ప్రాధాన్యం కొత్తవారికి అవకాశం

Ph: 9912580066



రంగా రెడ్డి సంపుటి : 13 సంచిక :229 ఎడిటర్: గౌడిశాల సోమయ్య శనివారం 18-01-2025 పేజీలు :4 వెల : 2రూ


## 31 నుంచి పార్లమెంటు బడ్జెట్ సమావేశాలు



**నమస్తే హైదరాబాద్ :** న్యూఢిల్లీ: పార్లమెంటు బడ్జెట్ సమావేశాలు ఖరారయ్యారు. రెండు విడతలుగా జరిగే ఈ సమావేశాల్లో తొలి విడత జనవరి 31 నుంచి ఫిబ్రవరి 13 వరకు జరుగుతాయి. రెండో విడత సమావేశాలు మార్చి 10 నుంచి ఏప్రిల్ 4 వరకూ జరుగుతాయి.పార్లమెంటు సమావేశాల షెడ్యూల్ ప్రకారం, ఈనెల 31న పార్లమెంటులో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రసంగంతో సమావేశాలు ప్రారంభవుతాయి. ఫిబ్రవరి 1న 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన సాధారణ బడ్జెట్‌ను కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ పార్లమెంటులో ప్రవేశపెడతారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల కారణంగా ఫిబ్రవరి 5న, రవిదాస్ జయంతి నేపథ్యంలో ఫిబ్రవరి 12న పార్లమెంటు కార్యకలాపాలకు సెలవు ఇవ్వాలని నిర్ణయించారు. శుక్రవారం సాయంత్రం అధికారికంగా ప్రకటన వెలువడే అవకాశం ఉంది.

## జడ్జి ముందు కూర్చొని తేల్చుకుందాం..

# లై డిటెక్టర్ టెస్టుకు సిద్ధమా? సీఎం రేవంత్‌కు కేటీఆర్ సవాల్



**నమస్తే హైదరాబాద్ :** తెలంగాణలో మళ్లీ సవాళ్లపర్వం మొదలైంది. లై డిటెక్టర్ టెస్టుకు నేను రెడీ.. సీఎం రేవంత్ రెడ్డి సిద్ధమా? అంటూ సవాల్ విసిరారు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు. అయితే విచారణను ఎదుర్కొంటున్న కేటీఆర్.. సీఎంను సవాల్ చేయడమేంటని కౌంటర్ ఇచ్చారు కాంగ్రెస్ నేతలు.మాజీ మంత్రి కేటీఆర్‌ని నిన్న ఏడుగంటల పాటు ప్రశ్నించింది ఈడీ. ఫార్ములా-ఈ కేసులో మనీలాండరింగ్ అభియోగాలపై కూపీ లాగింది. కానీ.. ఈడీ, ఏసీబీ ఒకేరకమైన ప్రశ్నలు అడిగాయని, అడిగిన సమాచారమంతా ఇచ్చేశానని చెప్పారు కేటీఆర్. ఇది రాజకీయ కక్ష సాధింపే తప్ప మరొకటి కాదు అన్నారు. లై డిటెక్టర్ పరీక్షకు సిద్దమేనా అని సీఎం రేవంత్‌కి సవాల్ విసిరారు. ఫార్ములా ఈ కారు రేసింగ్ కేసులో ఈడీ విచారణకు హాజరైన అనంతరం కేటీఆర్ చేసిన వ్యాఖ్యలు చర్చనీయాంశంగా మారాయి. ఏసీబీ అడిగిన ప్రశ్నలనే ఈడీ అధికారులు అడిగారన్నారు. ఏసీబీ, ఈడీ అడిగిన కృశ్చనరీ సీఎం రేవంత్ రెడ్డిదేనని ఆరోపించారు కేటీఆర్. రేవంత్‌పై ఏసీబీ, ఈడీ కేసులు ఉన్నాయి కాబట్టి అవే దర్యాప్తు సంస్థలతో తనపై కేసులు బనాయించారని విరుచుకుపడ్డారు. రేవంత్ రెడ్డిపై ఉన్న కేసులపై తన మీద నమోదైన కేసులపై లై డిటెక్టర్ టెస్టు చేస్తే నిగ్గుతేలుతుందన్నారు. న్యాయమూర్తి ముందు లైడిటెక్టర్ టెస్టుకు తాను సిద్ధమన్నారు. సీఎం రేవంత్ సిద్ధమా అని సవాల్ విసిరారు కేటీఆర్.కేటీఆర్ సవాల్‌కు కౌంటర్ ఇచ్చారు కాంగ్రెస్ నేతలు. ఏసీబీ, ఈడీ విచారణను ఎదుర్కొంటున్న కేటీఆర్ ముఖ్యమంత్రిని సవాల్ చేయడం ఏంటని ప్రశ్నించారు. పరిధి దాటి మాట్లాడటం సరికాదన్నారు. ఈడీ, ఏసీబీ విచారణకు సంబంధించిన వివరాలను బయటపెట్టడం కరెక్ట్ కాదని అద్దంకి దయాకర్ ఫైర్ అయ్యారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇంకా తామే అధికారంలో ఉన్నట్టు భ్రమపడుతున్నారని ఎద్దేవా చేశారు దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి. ఈడీ, ఏసీబీ కేసులను ఎదుర్కొంటున్న కేటీఆర్.. సీఎంకు సవాల్ విసరడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ఇదిలావుంటే, ఈడీ విచారణ నేపథ్యంలో ఖాకీ శాఖ అప్రమత్తమైంది. బీఆర్ఎస్ కార్యకర్తలు ముట్టడించే అవకాశం ఉందన్న నిఘా వర్గాల హెచ్చరికల నేపథ్యంలో గాంధీ భవన్ దగ్గర భారీ బందోబస్తు చేపట్టింది. నాంపల్లిలోని బీజేపీ రాష్ట్ర కార్యాలయం దగ్గర కూడా భద్రత కట్టుదిట్టం చేశారు.

## ఇక్కడ.. ఎనీటైం మందు గురూ..



**నమస్తే హైదరాబాద్ :** హైదరాబాద్: రాత్రి లేదు.. పగలు లేదు.. ఎప్పుడైనా సరే అక్కడ మద్యం అందుబాటులో ఉంటుంది. ఎక్కడో ఉన్న వైన్‌షాపుకు వెళ్లాల్సిన అవసరం లేకుండా ఇంటి పక్కన ఉండే గల్లీలోనే మద్యం లభిస్తుంది.. అంతేనా.. అవసరమైతే ఫోన్‌లో ఆర్డరిస్తే చాలు ఇంటికి సైతం సరఫరా చేస్తారు.. ఇదీ సరూర్‌నగర్‌ఎక్సైజ్ సర్కిల్ పరిధిలోని మీర్‌పేట్, బడంగ్‌పేట్ కార్పొరేషన్లలోని పరిస్థితి! 24గంటలూ తెరిచి ఉంచే బెల్టు షాపుల్లో ఎక్కువగా చీప్ లిక్కర్, ఇంకాస్త మెరుగైన బ్రాండు మద్యం మాత్రమే లభిస్తుంటుంది.సదరు చీప్ లిక్కర్‌కు బానిసలైన పేద, బడుగువర్గాల ప్రజలు తమ చెంతనే నిరాటంకంగా లభించే మద్యం కొనుగోలు చేస్తూ ఆర్థికంగా చితికి పోవడమే కాకుండా చివరకు అనారోగ్యం బారిన పడి ప్రాణాలు సైతం కోల్పోతున్నారు. ఒక్క బాలాపూర్‌లోనే గడిచిన ఏడాదిలో ఐదారుగురు యువకులు మద్యానికి బానిసలై శరీరంలోని అవయవాలు పాడై మరణించినట్టు స్థానికులు చెబుతున్నారు. నాలుగు రోజుల క్రితం బడంగ్‌పేట్ మునిసిపల్ కార్యాలయంలో ట్రాక్టర్ డ్రైవర్‌గా పని చేసే సత్యనారాయణ సైతం మద్యం తాగడం వల్ల మరణించడం గమనార్హం.

## కొత్త రేషన్ కార్డుల సర్వే వేళ కన్ఫ్యూజన్..




**నమస్తే హైదరాబాద్ :** తెలంగాణ ప్రజలు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న కొత్త రేషన్ కార్డులపై రేవంత్ రెడ్డి సర్కార్.. శుభవార్త చెప్పిన విషయం తెలిసిందే. జనవరి 26 నుంచి కొత్త రేషన్ కార్డులు పంపిణీ చేసేందుకు ప్రభుత్వం ముహూర్తం పెట్టటమే కాకుండా.. ఇప్పటికే గ్రామాల్లో సర్వే కూడా మొదలైంది. ఈ క్రమంలో.. ఓ వార్త వైరల్ అవుతూ.. జనాలను ఆందోళనకు గురి చేస్తోంది. కుటుంబంలో ఎవరికైనా కొత్త రేషన్ కార్డులు వస్తే.. ఇప్పటికే ఉన్న పాత రేషన్ కార్డును తొలగిస్తారంటూ ఓ వార్త సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది. అయితే.. ఈ వార్తలపై మంత్రి పొన్నం ప్రభాకర్ క్లారిటీ ఇచ్చారు.జనవరి 26 నుంచి కొత్త రేషన్ కార్డుల పంపిణీ ప్రక్రియ కోసం గ్రామాల్లో సర్వే జరుగుతుందని మంత్రి పొన్నం ప్రభాకర్ చెప్పుకొచ్చారు. రాష్ట్రంలో 2 కోట్ల 81 లక్షల మందికి ఇప్పటికే 90 లక్షల రేషన్ కార్డులు ఉన్నాయని పేర్కొన్న మంత్రి పొన్నం.. పాత రేషన్ కార్డులు తొలగించడం లేదని స్పష్టత ఇచ్చారు. అర్హత ఉండి రేషన్ కార్డులు లేని వారికి జనవరి 26 నుంచి కొత్త కార్డులు పంపిణీ చేయనున్నట్టు క్లారిటీ ఇచ్చారు. అయితే.. ఈ విషయంపై ప్రతిపక్షాలు కావాలనే రాజకీయం చేసి రాద్ధాంతం చేస్తున్నాయని మండిపడ్డారు. రేషన్ కార్డు అర్హత ఉండి రాకుంటే.. సంబంధిత అధికారికి, ప్రజా ప్రతినిధులకు విజ్ఞాపన పత్రాలు ఇవ్వొచ్చని.. ఇది నిరంతర

2లో

## బీజేపీ ఎంపీ రఘునందన్ రావు అరెస్ట్..

## సర్వత్రా ఉత్కంఠ..!




**నమస్తే హైదరాబాద్ :** తెలంగాణలో రాజకీయాలు రసవత్తరంగా మారుతున్నాయి. ఇప్పటికే బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ మీద కేసులు, విచారణలు నడుస్తుండగా.. మరోవైపు ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిపై కేసులు, అరెస్టు ఇలా హాట్ హాట్‌గా తెలంగాణ పాలిటిక్స్ నడుస్తున్నాయి. ఈ క్రమంలోనే.. మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. మెదక్ బీజేపీ ఎంపీ రఘునందన్ రావును పోలీసులు అరెస్ట్ చేశారు. శుక్రవారం (జనవరి 17న) సాయంత్రం వెలిమల తండాలో రఘునందన్ రావును పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అటునుంచి రఘునందన్ రావును నేరుగా పటాన్‌చెరు పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఎంపీ రఘునందన్ రావు.. ఈరోజు ఉదయం నుంచి గిరిజనులకు మద్దతుగా ఆందోళన నిర్వహించారు. పోలీసులు పలుమార్లు బుజ్జగించే ప్రయత్నం చేసినా రఘునందన్ రావు ఆందోళన విరమించలేదు. దీంతో.. రఘునందన్

2లో

## సింగపూర్‌తో రేవంత్ సర్కార్ కీలక ఒప్పందం..




**నమస్తే హైదరాబాద్ :**తెలంగాణలో విదేశీ పెట్టుబడులే లక్ష్యంగా సీఎం రేవంత్ రెడ్డి.. సింగపూర్ పర్యటనలో బిజీ బిజీగా గడుపుతున్నారు. పర్యటనలో భాగంగా.. రేవంత్ రెడ్డి సర్కార్ కీలక ఒప్పందంకుదుర్చుకుంది. తెలంగాణలో స్కిల్ డెవలప్‌మెంట్ కార్యక్రమంలో భాగస్వామ్యం అయ్యేందుకు సింగపూర్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్(%×ుజుూ%), సెంట్రల్ కాలేజీ ముందుకొచ్చారు. ఈ మేరకు.. యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ కీలక ఒప్పందం కుదుర్చుకుంది. యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీలో భాగస్వామ్యం కోసం పరస్పర సహకారానికి సంబంధించి సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబు సమక్షంలో సింగపూర్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ (%×ుజు%), యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీల మధ్య ఒప్పంద సంతకాలు జరిగాయి.
అంతకుముందు సీఎం రేవంత్ రెడ్డి, ఐటీ మంత్రి శ్రీధర్ బాబు ఉన్నతాధికారులతో కలిసి సింగపూర్‌లోని ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ (%×ుజుూ%)ను సందర్శించారు. సింగపూర్ ఐటీఈలో

2లో

# కొత్త రేషన్ కార్డుల సర్వే వేళ కన్ఫ్యూజన్..

ప్రక్రియ అని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. కరీంనగర్ జిల్లా చిగురు మామిడి మండలం ఇందుర్తి మండలంలో మంత్రి పొన్నం ప్రభాకర్ మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కీలక వ్యాఖ్యలు చేశారు. తెలంగాణలో 2 కోట్ల 81 లక్షల మందికి ఇప్పటికే 90 లక్షల రేషన్ కార్డులు ఉన్నాయని తెలిపారు. ఇప్పుడు పాత 90 లక్షల రేషన్ కార్డుల గురించి చర్చ కాదన్నారు. గత పదేళ్లుగా రేషన్ కార్డులు లేకుండా.. కొత్తగా పెళ్లి అయిన వారికి, కొత్త కుటుంబాలు, మార్పులు చేర్పులు, అర్హత ఉండి కొత్త రేషన్ కార్డులు రాని వారికి శుభవార్త చెబుతున్నామన్నారు. అర్హత ఉన్న వారికి జనవరి 26 నుంచి రేషన్ కార్డులు ఇస్తామని స్పష్టం చేశారు. పాత రేషన్ కార్డులు తొలగించడం లేదని.. ఇందులో ఎలాంటి కన్ఫ్యూజన్ లేదని మంత్రి పొన్నం ప్రభాకర్ క్లారిటీ ఇచ్చారు. ఈ విషయంపై ఎవరైనా తప్పుడు ప్రచారం చేస్తే నమ్మొద్దని చెప్పుకొచ్చారు. కుల సర్వే ఆధారంగా అప్లికేషన్ల సమాచారంతో కొత్త రేషన్ కార్డులు వస్తున్నాయని ఉద్ఘాటించారు. ఇందుర్తిలో 71 కొత్త రేషన్ కార్డులు వచ్చాయన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డులు వస్తున్నాయన్నారు. 2 లక్షల లోపు రైతు రుణమాఫీ చేశామని తెలిపిన మంత్రి పొన్నం ప్రభాకర్.. రైతు భరోసా పథకం కింద.. రూ.12 వేల పెట్టుబడి సాయం ఇవ్వనున్నట్టు పేర్కొన్నారు. వ్యవసాయ యోగ్యమైన ప్రతి ఎకరాకు రైతు భరోసా వస్తుందన్నారు. ఇక.. భూమి లేని రైతు కూలీలకు కూడా రూ.12 వేల ఆర్థిక సాయం అందిస్తున్నట్టు తెలిపారు.

# మృతుల కుటుంబాలను పరామర్శించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి

**దేవరుప్పుల( నమస్తే హైదరాబాద్):**దేవరుప్పుల మండలంలోని పెద్దమడూరు గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ కార్యకర్త భార్య (25) కెమిడి మమత వ్యవసాయ బావి వద్ద అకస్మాత్తుగా తేనెటీగలు కుట్టి ఆరోగ్య పరిస్థితి విషమించి చికిత్స పొందుతూ మృతి చెందారు. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మృతురాలి ఇంటికి వెల్లి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి అదే గ్రామంలో సీనియర్ నాయకులు గొడిశాల నర్సయ్య తండ్రి గొడిశాల అబ్బయ్య ఇటీవలే మరణించగా ఆ కుటుంబాలను పరామర్శించి అండగా ఉంటానని ధైర్యం చెప్పారు.

ఈ కార్యక్రమంలో దేవరుప్పుల మండలం బీఆర్ఎస్ పార్టీ నాయకులు , పెద్ద మడూరు గ్రామ ముఖ్య నాయకులు ,కార్యకర్తలు యూత్ సోషల్ మీడియా నాయకులు



పాల్గొన్నారు.

# ప్రజలందరూ కంఠమహేశ్వర స్వామి ఆశీస్సులతో సుభిక్షంగా ఉండాలి-తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు



**నమస్తే హైదరాబాద్ తుంగతుర్తి ప్రతినిధి జనవరి17:**

తెలంగాణ రాష్ట్రంలో గీత కార్మికులకు రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం చేయుతనందిస్తూ కాటమయ్య కవచం కీట్ల పంపిణీకి శ్రీకారం చుట్టిందని కంఠమహేశ్వర స్వామి అనుగ్రహముతో గ్రామ ప్రజలు సుభిక్షంగా ఉండాలని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్ పేర్కొన్నారు. శుక్రవారం మండల పరిధిలోని బండ రామారం గ్రామంలో గౌడ కులస్తుల ఆరాధ్య దైవం కంఠమహేశ్వర స్వామి పండగ వైభవంగా జరిగింది. ఈ పండుగకు కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు, మాజీ ఎంపిటిసి రేగటి రవి, ఆహ్వానం మేరకు ఎమ్మెల్యే మందుల సామెల్ , మడ్డి కృష్ణమూర్తి ఆహ్వాన మేరకు తెలంగాణ రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నాగరి గారి ప్రీతం, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాష్ట్ర రైతు సంక్షేమ కమిషన్ సభ్యులు చెవిటి వెంకన్న యాదవ్ లు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువ నాయకులు పిసిసి సభ్యులు రామ్ రెడ్డి సర్వోత్తమ్ రెడ్డి హాజరై నాయకులతో కలిసి దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. గ్రామ ప్రజలకు గౌడ కులస్తులకు కాటమయ్య పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... స్వామి వారి ఆశీస్సులు ప్రతి ఒక్కరికి మెండుగా ఉండాలని అందరూ ఆయురారోగ్యాలతో జీవించాలని కోరుకున్నట్లు వెల్లడించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా పాలనను ప్రజలంతా దీవించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా డిసిసిబి డిసిఎంఎస్ డైరెక్టర్ తుంగతుర్తి సింగిల్ విండో చైర్మన్ గుడిపాటి సైదులు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న, మండల అధ్యక్షుడు దొంగరి గోవర్ధన్, ఉప్పునూతల జయ చందర్ రెడ్డి, ఉప్పుల రాంబాబు యాదవ్, గంగరాజు యాదవ్, నాయకులు నల్లు రామచంద్రారెడ్డి, పాల్వాయి నగేష్, దాయం ఝాన్సీ రాజిరెడ్డి, దాసరి శ్రీను, పొన్నాల సృజన్,రేగటి వెంకటేష్, కలకోట్ల మల్లేష్,భాష బోయిన వెంకన్న, సగ్గం నర్సయ్య, రుద్ర రామచంద్రు ,ముత్యాల వెంకన్న రాముల యాదవ్ ఆకారపు ముత్తిలింగం, ఎల్లయ్య సైదులు తదితర నాయకులు పాల్గొన్నారు

# ప్రతి అర్హుడైన పేదవాడికి ప్రభుత్వ పథకం : జగదీశ్వర్ గౌడ్

**నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి** : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టనున్న ఇందిరమ్మ ఇళ్ళు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా, రేషన్ కార్డుల పంపిణి వంటి పథకాల్లో భాగంగా ఈ నెల 16 నుండి 20 వరకు అధికారుల బృందం పర్యటించి అర్హులను గుర్తించే ప్రక్రియ మొదలైందని,ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి వి.జగదీశ్వర్ గౌడ్ ఒక ప్రకటనలో కోరారు.ఎలాంటి తారతమ్యాలు లేకుండా అర్హుల ఎంపిక జరిగే విధంగా ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకోడం జరుగుతుందని, ప్రతి అర్హుడైన పేదవాడికి పథకం అందే విధంగా అధికారులు కృషి చేయాలని ఆశించారు. ఆరు గ్యారెంటీల్లో భాగంగా ఇప్పటికే పలు హామీలను రేవంత్ ప్రభుత్వం అమలు చేసిందన్నారు. పేదవాడి కలలను నెరవేర్చడమే ప్రభుత్వ లక్ష్యం అని, వారి అభ్యున్నతికి పాటుపడే



విధంగా ప్రభుత్వ నిర్ణయాలు ఉంటాయని తెలిపారు.

# రాజకీయాలకతీతంగా ఇందిరమ్మ ఇళ్లు మంజూరు

రాజకీయాలకతీతంగా అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇళ్లు నిర్మించి ఇస్తామని ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి అన్నారు. ఈ ఏడాది నియోజకవర్గంలో 3500 ఇళ్లు మంజూరు చేస్తున్నామని, డిసెంబరు చివరి నాటికి నిర్మాణం పూర్తి చేసే బాధ్యత అధికారులదేనన్నారు. అదనంగా ఇళ్లు తీసుకువస్తామని ఆయన చెప్పారు. ఇబ్రహీంపట్నం మండల పరిషత్ ఆవరణలో శుక్రవారం మోడల్ ఇందిరమ్మ ఇల్లు నిర్మాణానికి ఆయన శంకుస్థాన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇళ్ల పథకంలో పారిశుద్య కార్మికులకు ప్రాధాన్యతనిస్తామన్నారు. బీఆర్ఎస్ డబుల్ బెడ్‌రూం ఇళ్లంటూ తొమ్మిదిన్నరేళ్లలో ఈ ప్రాంతంతో ఏ ఒక్కరికీ ఇళ్లు కేటాయించకుండా మోసం చేసిందని, ప్రజాపాలనలో పేదలకు లబ్ధిచేకూరేలా కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. ఇందిరమ్మ కమిటీలు, అధికారులు సమన్వయంతో పథకాన్ని ముందుకు తీసుకుపోతామని, పేద మహిళలకు ఏటా రూ.12వేలు ఇచ్చే కార్యక్రమం చేపడతామన్నారు.

# సింగపూర్‌తో రేవంత్ సర్కార్ కీలక ఒప్పందం..

సాంకేతిక నైపుణ్యాల అభివృద్ధి సహా 20కి పైగా విభిన్న డొమైన్‌ల పనితీరును రేవంత్ రెడ్డి బృందం పరిశీలించింది. ఆయా రంగాల్లో పనిచేస్తున్న నిపుణులు, సిబ్బందితో రేవంత్ రెడ్డి ముచ్చటించారు.ఐటీఈ పరిశీలన అనంతరం జరిగిన చర్చలు, సంప్రదింపుల మేరకు తెలంగాణలో స్కిల్స్ డెవలప్‌మెంట్ కార్యక్రమంలో భాగస్వామ్యం కావడానికి సంబంధించి సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో ఐటీఈ అధికారులు.. యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ వైస్ చాన్సలర్ వీఎల్ వీఎస్ఎస్ సుబ్బారావు ఒప్పందంపై సంతకాలు చేశారు. ఈ ఒప్పంద కార్యక్రమంలో ఐటీఈ సింగపూర్ అకడమిక్, అడ్మిన్ సర్వీసెస్ డిప్యూటీ డైరెక్టర్ పర్విందర్ సింగ్, ఐటీఈ ఎడ్యుకేషన్ సర్వీసెస్ డిప్యూటీ డైరెక్టర్ ఫాబియన్ చియాంగ్, జయేష్ రంజన్‌తో పాటు ఇతర అధికారులు పాల్గొన్నారు. తెలంగాణ ప్రభుత్వ ఆహ్వానం మేరకు ఐటీఈ ప్రతినిధి బృందం త్వరలోనే హైదరాబాద్‌లో పర్యటించనుంది.అంతకుముందు.. సింగపూర్ విదేశాంగ మంత్రి వివియన్ బాలకృష్ణన్‌తో సీఎం రేవంత్ రెడ్డి భేటీ అయ్యారు. అద్భుతమైన అంతర్ దృష్టి కలిగిన ఇండోఫైల్‌తో చాలా ఆకర్షణీయమైన, ఫలవంతమైన.. విస్తృత చర్చలతో సింగపూర్‌లో పర్యటనను ప్రారంభించినట్లుగా రేవంత్ బృందం ట్వీట్ చేసింది.

# బీజేపీ ఎంపీ రఘునందన్ రావు అరెస్ట్.. సర్వత్రా ఉత్కంఠ..!

రావును పోలీసులు అరెస్టు చేశారు. రఘునంనదన్ రావును అరెస్టు చేసే సమయంలో.. పోలీసులను గిరిజనులు అడ్డుకునే ప్రయత్నం చేశారు. ఈ క్రమంలో పోలీసులకు, గిరిజనులకు మధ్య వాగ్వాదం, తోపులాట జరగ్గా.. ఉద్రిక్త వాతావరణం చోటుచేసుకుంది.

కాగా.. వెలిమల భూవివాదం గత పది రోజులుగా కొనసాగుతున్న విషయం తెలిసిందే. తమకు న్యాయం చేయాలంటూ గిరిజనులు నిత్యం ఆందోళనలు నిర్వహిస్తూనే ఉన్నారు. కానీ ప్రభుత్వం తరపు నుంచి ఎలాంటి స్పందన రాకపోవటంతో.. గిరిజనుల ఆందోళనకు మద్దతుగా మెదక్ ఎంపీ రఘునందన్ రావు మద్దతు తెలిపారు. గిరిజనులకు బీజేపీ అండగా నిలుస్తుందని.. గురువారం (జనవరి 16న) పార్టీ కార్యాలయంలో ప్రకటించిన రఘునందన్ రావు.. శుక్రవారం (జనవరి 17న) ఉదయం పార్టీ శ్రేణులతో కలిసి వెలిమల తండాకు చేరుకున్నారు.

గిరిజనులతో కలిసి వెలిమల తండా నుంచి సదరు భూముల వద్దకు ర్యాలీగా చేరుకుని రఘునందన్ రావు ఆందోళన నిర్వహించారు. ఎంతసేపటికీ ఆందోళన విరమించకపోవటంతో.. పోలీసులు ఆయనను అదుపులోకి తీసుకుని ఆందోళనకారులను చెదరగొట్టారు. అయితే.. రఘునందన్ రావును పోలీసులు అరెస్ట్ చేయటంతో.. తర్వాత ఏం జరగనుందని సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. రఘునందన్ రావును అరెస్టు చేయటంపై అటు గిరిజనులు, ఇటు బీజేపీ శ్రేణులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

# వాలీబాల్ క్రీడాకారుడు బబ్బూరి మహేష్ ని సన్మానించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి



**దేవరుప్పుల (నమస్తే హైదరాబాద్):** రాష్ట్ర స్థాయిలో జరిగిన అండర్18 వాలీబాల్ పోటీలో మన ఉమ్మడి వరంగల్ టీం విజయం సాధించిన సందర్భంగా దేవర్పుల మండలం పెద్దమడూర్ గ్రామానికి చెందిన బబ్బూరి రవి వినోద కుమారుడు బబ్బూరి మహేష్ వాలీబాల్ గేమ్ లో మొదటి స్థానం లో విన్నర్ ట్రోఫీ గెలుపొందారు ఈ సందర్భంగా మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మహేష్ ని శాలువతో సన్మానించి అభినందించారు.

# మైనర్లతో పనిచేయిస్తున్న యజమానులపై కేసు

మైనర్లతో పనిచేయిస్తున్న నలుగురు దుకాణం యజమానులపై ఘట్‌కేసర్ పోలీసులు కేసు నమోదు చేశారు. సీఐ పరశురాం తెలిపిన వివరాలిలా ఉన్నాయి. బాలకార్మిక వ్యవస్థను రూపుమాపాలని చేపట్టిన ఆపరేషన్ స్మైల్‌లో భాగంగా గురువారం ఘట్‌కేసర్ పోలీసులు పలుదుకాణాలు, పరిశ్రమల్లో దాడులు నిర్వహించారు. ఘట్‌కేసర్ ఈడబ్ల్యుఎస్ కాలనీలోని రాజ్‌మార్ట్‌లో పనిచేస్తున్న ఓ మైనర్‌ను, కొండాపూర్‌లోని ఇటుకబట్టీల్లో పనిచేస్తున్న బాలుడిని, శివారెడ్డిగూడలోని ఫాల్‌సీలింగ్ దుకాణంలో పనిచేస్తున్న బాలుడిని, ఎన్ఎఫసీనగర్‌లో సాగర్ అనే మేస్త్రీ వద్ద పనిచేస్తున్న బాలకార్మికున్ని పోలీసులు అదుపులోకి తీసుకుని హోంకు పంపించారు. అనంతరం దుకాణం యజమానులు, మేస్త్రీపై కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు. పోచారం ఐటీ కారిడార్ పోలీసుస్టేషన్ పరిధిలోని అన్నోజిగూడ ఎన్టీపీసీ చౌరస్తా వద్ద స్టీల్ దుకాణంలో పనిచేస్తున్న మైనర్ బాలుడిని అదుపులోకి తీసుకోని హోంకు తరలించి, యజమానిపై కేసు నమోదు చేసినట్లు సీఐ రాజువర్మ తెలిపారు.

## నేడు విద్యుత్ సరఫరా అంతరాయం

**ఘట్కేసర్ జనవరి 17(నమస్తే హైదరాబాద్)**
మేడ్చల్ జిల్లా పోచారం మున్సిపల్ పరిధిలో శనివారం (18.01.25) రోజున విద్యుత్ అంతరాయం ఉందని నారపల్లి ఏఈ ప్రదీప్ తెలిపిన ప్రకారం మధ్యాహ్నం1100 నుండి 1300 వరకు విద్యుత్ అంతరాయ ప్రాంతాలు, అన్నజిగూడ, ఎస్ ఎల్ ఎం ఎస్ కాలనీ, ఎల్ఐజి, జైపూరి కాలనీ, సాయి నగర్ కాలనీ, ఇందిరానగర్ ఓల్డ్ విలేజ్. మరియు 1400 నుంచి 1430 వరకు పోచారం విలేజ్, డాక్టర్స్ కాలనీ, విజయ్ సాయి ఎన్క్లేవ్. విద్యుత్ అంతరాయం కి చింతిస్తూ, ప్రజలు సహకరించగలరు.

## ఫోటో ఆల్బమ్ ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, ఇన్చార్జ్ ఝాన్సీ రెడ్డి

**దేవరుప్పుల( నమస్తే హైదరాబాద్):** దేవరుప్పుల మండల వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ కోసం గత సర్వత్రిక ఎన్నికలలో పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి గెలుపు కోసం పనిచేసిన కామారెడ్డి గూడెం గ్రామానికి చెందిన కొంగారి ఉమేష్ కార్యకర్తగా ఎదిగి మంచి గుర్తింపు తెచ్చుకున్నాడు. శుక్రవారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నల శ్రీరాములు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ మండల ఎన్ఎస్ యు ఐ అధ్యక్షుడు కొంగరి ఉమేష్ మండల వ్యాప్తంగా తను చేసిన ప్రచార ఆల్బమ్ ను పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి , ఇన్చార్జ్ అనుమాండ్ల ఝాన్సీ రెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించారు. అనంతరం కొంగరి ఉమేష్ ను వారు అభినందించారు.



## శేరిలింగంపల్లిలోని సమస్యలకు శాశ్వత పరిష్కారం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్



**నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి :** శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలో పెండింగులో ఉన్న మంజీర పైప్ లైన్ పనులను మంజూరు చేయాలని,హాఫీజ్ పెట్ ఫ్లైఓవర్ నుంచి హుడా కాలనీ వరకు మంజీర రోడ్డులో చేపట్టిన సీసీ రోడ్డు పనులను త్వరగా పూర్తి చేసి ప్రజలకు రోడ్డును అందుబాటులోకి తీసుకురావాలని శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్ అధికారులను ఆదేశించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మార్గదర్శకంలో, మున్సిపల్ శాఖమంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు దిశనిర్దేశంలో అభివృద్ధి పనులు పూర్తి స్థాయిలో చేపట్టడం జరుగుతుందని,మంజీర పైప్ లైన్ పనులతో ప్రజలకు శాశ్వత పరిష్కారం చూపేవిధంగా యుద్ధ ప్రాతిపదికన పనులుచేపట్టడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర లేబర్ సెల్ ఉపాధ్యక్షులు నల్ల సంజీవ రెడ్డి,రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు వీరేందర్ గౌడ్,జనరల్ సెక్రటరీ కృష్ణ ముదిరాజ్,కాలనీ సభ్యులు నారాయణ రావు,కృష్ణ మూర్తి,ప్రసాద్,వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## కొత్తగూడ గ్రామంలో సమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్యే గాంధీకి వినతి

**నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి :** కొండాపూర్ డివిజన్ పరిధిలోని కొత్తగూడ విలేజ్ వాసులు పలు సమస్యలు, చేపట్టవలసిన పలు అభివృద్ధి పనుల పై పీఎసీ చైర్మన్,ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీని వివేకానంద నగర్ లోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు. దీనిపై పీఎసీ చైర్మన్,ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ సానుకూలంగా స్పందించారు. ఈ సందర్భంగా కొత్తగూడ విలేజ్ వాసులు మాట్లాడుతూ కాలనీలో అంపూర్తిగా మిగిలిపోయిన సీసీ రోడ్డు ను వేయాలని, మంచి నీటి వ్యవస్థ ను మెరుగుపరచాలని, వీధి దీపాల వ్యవస్థను ఏర్పాటు చేయాలని కోరారు. ఈ సందర్భంగా %ూాజ% చైర్మన్ గాంధీ మాట్లాడుతూ త్వరలోనే కొత్తగూడ విలేజ్ లో పర్యటిస్తానని, కొత్తగూడలో నెలకొన్న అసంపూర్తిగా మిగిలిపోయిన రోడ్ల సమస్యను



త్వరితగతిన పరిష్కరిస్తామని, త్వరలోనే సీసీ రోడ్డు ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడ వాసులు ఉట్ల దశరథ్, ప్రసాద్,కృష్ణ, శ్రీనివాస్, నరేష్, శ్రీహరి, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## కామ్రేడ్ యానాల వీరారెడ్డి ఆశయాలను కొనసాగిదాం - కామ్రేడ్ అవునూరి మదన్న





**నాగారం, నమస్తే హైదరాబాద్ :(జనవరి 17)**
కామ్రేడ్ యానాల వీరారెడ్డి ఆశయాలను కొనసాగిద్దామని సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ ఆవునూరి మాదన్న అన్నారు.కామ్రేడ్ యానాల వీరారెడ్డి 34 వ వర్ధంతి సందర్బంగా సూర్యాపేట జిల్లా నాగారం మండలం వర్ధమానుకోట గ్రామంలో గురువారం ఏఐకేఎంఎస్ జిల్లా కార్యదర్శి బొడ్డు శంకర్ అధ్యక్షతన బహిరంగ సభ నిర్వహించారు. కామ్రేడ్ యానాల వీరారెడ్డి స్తూపం వద్ద ఉన్న దిమ్మె పై కామ్రేడ్ అవునూరి మదన్న, వర్ధమానుకోట గ్రామంలో ఉన్న దిమ్మెలపై న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి మండరి డేవిడ్ కుమార్, ఏఐకేఎంఎస్ జిల్లా నాయకులు జాజుల సామ్యూల్ లు జండా ఆవిష్కరణ చేశారు అనంతరం భారీ ర్యాలీ నిర్వహించారు. వీరారెడ్డి చిత్రపటానికి తల్లి చంద్రమ్మ ముఖ్య వక్తలు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి సిపిఐ (ఎంఎల్ )న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ అవునూరి మదన్న మాట్లాడుతూ పిడిఎస్ యు విద్యార్థి ఉద్యమంలో చురుకైన పాత్ర పోషించి మల్లేపల్లి వద్ద రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కామ్రేడ్ యానాల వీరారెడ్డి నేటి యువతరానికి ఆదర్శప్రాయమని, ఆయన అడుగుజాడల్లో ముందుకు కొనసాగాలని అన్నారు.
కామ్రేడ్ యానాల వీరారెడ్డి తన ఉన్నతమైన చదువులను, ఉద్యమ అవసరాల కోసం వదిలేసుకొని సూర్యాపేట ప్రాంతం నుండి దేవరకొండ ప్రాంతానికి పూర్తి కాలపు కార్యకర్తగా వెళ్లి ఆ ప్రాంత ప్రజలు, విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాడారని అన్నారు. పాలేర్లు ఎదుర్కొంటున్న సమస్యలపై, అధిక వడ్డీలపై, బ్లాక్ మార్కెట్లో ఎరువుల దందాపై పోరాడి విజయాలు సాధించాడని అన్నారు. అనేక మంది పేద ప్రజలు ఇళ్ల స్థలాలు లేక ఇబ్బందులు ఎదుర్కొంటుంటే పోరాడి పేదలకు, మత్స్య కార్మికులకు ఇళ్ల స్థలాలు ఇప్పించాడని అన్నారు. ఆ ప్రాంతం పెత్తందారులు ,భూస్వాములు, సారా కాంట్రాక్టర్లు కామ్రేడ్ వీరారెడ్డి పై కక్ష సాధింపుతో హత్య చేయడానికి పూనుకున్నారని అయినా బెదరకుండా చెదరకుండా ఉద్యమాన్ని నడిపించాడు అని అన్నారు. సిపిఐ (ఎం ఎల్ ) న్యూడెమోక్రసి జిల్లా కార్యదర్శి మండారి డేవిడ్ కుమార్ మాట్లాడుతూ 1990 దశకంలో హిందూ మతోన్మాదం బుసలు కొడుతున్న నేపథ్యంలో దానికి వ్యతిరేకంగా నల్గొండలో జరిగిన బహిరంగ సభకు పెద్ద ఎత్తున ప్రజలను కదిలించడంలో నాయకత్వం వహిస్తూ రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడని అన్నారు. అయినా ఇప్పటికి బ్రాహ్మణీయ మనువాద పెత్తందారులు నేటికీ దళితులు,ఆదివాసులు, మైనార్టీలు ఇతర ప్రజలను అణచివేతకు గురి చేస్తున్నారని అన్నారు. నాడు వీరారెడ్డి ఏదైతే హిందూ మతోన్మాదం పై పోరాడాడో నేటికీ పోరాడాల్సిన పరిస్థితిలు ఏర్పడ్డాయని అన్నారు. అసమానతలు లేని వ్యవస్థ కోసం వీరారెడ్డి పోరాడారని ఆయన ఆశయాల సాధన కోసం కంకణబద్ధులై ముందుకు కొనసాగాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రజా యుద్ధ నౌక ఏపూరి సోమన్న,ఐఎఫ్టియు జిల్లా కార్యదర్శి గంట నాగయ్య, పి వై ఎల్ రాష్ట్ర అధ్యక్షులు ఇందూరు సాగర్, ఐఎఫ్టియు జిల్లా ఉపాధ్యక్షులు కునుకుంట్ల సైదులు, పి డి ఎస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షులు పోలేబోయిన కిరణ్, అరుణోదయ జిల్లా అధ్యక్షులు ఉదయగిరి, బి ఓ సి జిల్లా కార్యదర్శి దేసోజు మధు, ఏఐకేఎంఎస్ డివిజన్ అధ్యక్షులు సంపేట కాశయ్య, అరుణోదయ రాష్ట్ర నాయకులు తడకమళ్ల సంజీవ్, ఎస్ డి ఎల్ సి పోలేబోయిన లింగయ్య, వెుగిళ్ళ అంజయ్య,సోమయ్య, నాతి ఉప్పలయ్య,అరుణోదయ జిల్లా నాయకులు గండు నాగేష్ , ఎర్ర ఉమేష్, బోల్లే వెంకన్న, నర్సిరెడ్డి, పి డి ఎస్ యు జిల్లా అధ్యక్షులు పుల్లూరి సింహాద్రి డివిజన్ కార్యదర్శి పిడమర్తి భరత్, మందడి శ్రీధర్, గంట మల్లయ్య, తొట్ల మహేందర్, బయన్న, కృష్ణమూర్తి, సైదులు, సోమయ్య, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మృతదేహానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే మందుల

**నమస్తే హైదరాబాద్ తుంగతుర్తి ప్రతినిధి జనవరి 17:**
తుంగతుర్తి మండల కేంద్రానికి చెందిన భవన నిర్మాణ కార్మికుడు తడకమల్ల సుధాకర్ శుక్రవారం ఉదయం అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే మందుల సామెల్ సుధాకర్ మృతదేహానికి పూలమాలలు వేసే నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చి రూ.5000 ఆర్థిక సహాయం అందజేశారు. ఎమ్మెల్యే వెంట మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న,పట్టణ అధ్యక్షుడు ఉప్పుల రాంబాబు యాదవ్, కాంగ్రెస్ సేవాదళ్ యంగ్ బ్రిగేడ్ అధ్యక్షుడు కాసర్ల గణేష్, గంగరాజు యాదవ్, బొంకూరి జలంధర్, బొంకూరి రంజిత్, తడకమల్ల రమేష్, సుమన్, నాగయ్య,కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.



## ఉత్సాహంగా అన్సారి క్రికెట్ టోర్నమెంట్



**మేడిపల్లి (నమస్తే హైదరాబాద్):** యువతలో క్రీడాస్ఫూర్తిని పెంపొందించమే లక్ష్యంగా అన్సారి క్రికెట్ క్లబ్ ఆధ్వర్యంలో బాబు రావ్ గ్రౌండ్స్ నందు నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ ఉప్పల్ సీసన్1 ఉత్సాహంగా సాగింది. శుక్రవారం జరిగిన ఫైనల్ లో మల్కాజిగిరి పార్లమెంట్ బీఆర్ఎస్ ఇంచార్జ్ రాగిడి లక్ష్మా రెడ్డి, పీర్జాదిగూడ నగర మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి ముఖ్య అతిధులుగా పాల్గొన్నారు. ఫైనల్ మ్యాచ్ లో గెలిచిన బోరబండ జట్టుకు రూ.40,000/- నగదు తో పాటు ట్రోఫీ, రన్నరప్ గా నిలిచిన పీర్జాదిగూడ జట్టుకు రూ.20,000/- నగదుతో పాటు ట్రోఫీ ని బహుమతి అందజేశారు.ఈ సందర్బంగా ఉత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను అభినందించారు.ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు లేతాకుల రఘుపతి రెడ్డి అరటికాయల భాస్కర్ ముదిరాజ్ కార్పొరేటర్లు కొల్తూరి మహేష్,మధుసూదన్ రెడ్డి, బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి ఏడవల్లి రఘువర్ధన్ రెడ్డి నాయకులు పిల్లి నాగరాజు పంగ రాజేశ్వర్ రెడ్డి పంగ మహేందర్ రెడ్డి రంగ భాస్కర్ కృష్ణ నాగిరెడ్డి షరీఫ్ ప్రమోద్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసిన నాయకులు

**మేడిపల్లి (నమస్తే హైదరాబాద్):**

పీర్జాదిగూడ నగరపాలక సంస్థలోనిహొపలు వార్డు 4,15,16,17,18 మరియు 19 లలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన /ప్రారంభోత్సవ కార్యక్రమాలు డ్రైనేజీ మరియు సిసి రోడ్లు పలు అభివృద్ధి కార్యక్రమాలు మేయర్ అమర్ సింగ్ ఆధ్వర్యంలో జరిగాయి.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిలుగా మేడ్చల్ నియోజకవర్గ ఇంచార్జ్ టిపిసిసి ఉపాధ్యక్షులు తోటకూర వజ్రష్ యాదవ్,మాజీ శాసనసభ్యులు మల్లిపెద్ది సుధీర్ రెడ్డి,డిప్యూటీ మేయర్ కుర్ర శివ కుమార్ గౌడ్,స్థానిక కార్పొరేటర్లతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా మేయర్ అమర్ సింగ్ మాట్లాడుతూ

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా పరిపాలనలో అభివృద్ధి మరియు సంక్షేమం ప్రధాన లక్ష్యాలుగా ఉన్నాయని అన్నారు.సిసి రోడ్లు మరియు డ్రైనేజీ పలు అభివృద్ధి నిర్మాణాలు చేపట్టామని తెలిపారు.రానున్న రోజుల్లో పెద్ద ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని అన్నారు.

ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ కుర్ర శివ కుమార్ గౌడ్,కమిషనర్ త్రిలేశ్వర్ రావు,డి.ఈ సాయినాథ్ గౌడ్,పలు డివిజన్ల కార్పొరేటర్లు,కో ఆప్షన్ సభ్యులు సీనియర్ నాయకులు,మహిళ నాయకురాలు,డివిజన్ల సీనియర్ నాయకులు,కాలనీ అసోసియేషన్ సభ్యులు,యూత్ సభ్యులు,కాలనీవాసులు మరియు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.





## హనుమాన్ అభినందన సభలో పాల్గొన్న విక్రమ్ రెడ్డి



**ఘట్కేసర్ జనవరి 17 (నమస్తే హైదరాబాద్)**

మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మున్సిపల్ పరిధిలోని బంధన్ ఫంక్షన్ హాల్ లో మంగు రాధిక ఆధ్వర్యంలో హనుమాన్ అభినందన సభ నిర్వహించడం జరిగింది.

అభినందన సభకు ముఖ్యఅతిథిగా బిజెపి పార్టీ జిల్లా అధ్యక్షుడు విక్రమ్ రెడ్డి హనుమాన్ కి శాలువ కప్పి అభినందనలు తెలిపారు.

హనుమాన్ మాట్లాడుతూ గత నాలుగు సంవత్సరాలలో ఘట్కేసర్ బిజెపి పార్టీ అభివృద్ధికి నా వంతు కృషి చేశాను, అన్నదమ్ముల వలె అందరి వద్ద నుంచి సలహాలు సూచనలు తీసుకొని వాటిని పాటిస్తూ బిజెపి పార్టీ అభ్యున్నతికై పాటుపడిన నాకు ఇలాంటి అభినందనల సభ నిర్వహించడం చాలా సంతోషంగా ఉంది అని అన్నారు.

ఈ కార్యక్రమంలో

కొమ్మిడి మైపాల్ రెడ్డి ఘట్కేసర్ మున్సిపల్ అధ్యక్షుడు, గుండ్ల ఆంజనేయులు, కాలేరు రామోజీ, ఎదగని శ్రీరామ్, పల్లె మధు, ఘట్కేసర్ మండల అధ్యక్షుడు ప్రవీణ్, సోమసాని రమేష్, బిజెపి కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు

## ఆ ప్రాంతంలోని భూములకు రైతు భరోసా కట్.. తేల్చేసిన అడిషనల్ కలెక్టర్ ప్రతిమ సింగ్




తెలంగాణలోని అన్నదాతలు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న రైతు భరోసాను ప్రారంభించేందుకు రేవంత్ రెడ్డి సర్కార్ ముహూర్తం ఖరారు చేసిన విషయం తెలిసిందే. జనవరి 26వ తేదీ నుంచి అన్నదాతల అకౌంట్‌లోకి ఎకరాకు రూ.12 వేల చొప్పున పెట్టుబడి సాయాన్ని జమ చేసే ప్రక్రియను ప్రభుత్వం ప్రారంభించనున్నట్టు సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. అయితే.. రాష్ట్రంలో వ్యవసాయ యోగ్యమైన ప్రతీ ఎకరానికి రైతు భరోసా ఇస్తామని ప్రభుత్వం ప్రకటించింది. ఈ మేరకు రైతు భరోసా పథక మార్గదర్శకాలు కూడా విడుదల చేసింది. గత ప్రభుత్వంలో గుట్టలు, పుట్టలు, రోడ్లకు కూడా రైతు బంధు ఇచ్చారని.. కానీ ఈసారి అలా కాకుండా వ్యవసాయానికి యోగ్యమైన భూములకే, అది కూడా భూభారతిలో నమోదైన భూమికే రైతు భరోసా ఇస్తామని మార్గదర్శకాల్లో స్పష్టం చేసింది. ఈ క్రమంలో.. గ్రామాల్లో రైతు భరోసాకు సంబంధించి అధికారులు సర్వే మొదలుపెట్టారు. ఎక్కడికక్కడ బృందాలుగా ఏర్పడి.. క్షేత్రస్థాయిలోకి వెళ్లి వ్యవసాయ యోగ్యమైన భూములను గుర్తిస్తున్నారు. వ్యవసాయ యోగ్యం కానీ భూములను గుర్తించి.. వాటిని జాబితా నుంచి తొలగిస్తున్నారు. ఈ క్రమంలోనే.. రంగారెడ్డి జిల్లా యాచారం మండలంలో జిల్లా అడిషనల్ కలెక్టర్ ప్రతిమ సింగ్ ఆధ్వర్యంలో అధికారులు రైతు భరోసా సర్వే నిర్వహిస్తున్నారు.శుక్రవారం (జనవరి 17న) మండల కేంద్రంలోని రైతు వేదికను ఏడీ సుజాత, ఆర్డీవో అనంతరెడ్డితో కలిసి ప్రతిమ సింగ్ సందర్శించారు. సర్వే చేసిన భూ రికార్డులను పరిశీలించారు. సాగు చేయని భూముల వివరాలను రైతు భరోసా నుంచి తొలగించాలని అధికారులను ఆదేశించారు. గ్రామాల్లో బృందాలుగా విడిపోయి ఒకే సర్వే నెంబర్‌లో ఉన్న బై నెంబర్లు గుర్తిస్తూ పకడ్బందీగా సర్వే చేపట్టాలని సూచించారు. రాళ్లు, రప్పలు, గుట్టలు, చెట్లు, రైస్ మిల్, పెట్రోల్ బంకులు, ఇతర పరిశ్రమలు, లేఅవుట్ ఉన్న భూములు, రోడ్ల భూములు, భవనాలు నిర్మించుకున్న భూముల వివరాలను రైతు భరోసా నుంచి తొలగించాలని అధికారులు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. 21, 23వ తేదీల్లో గ్రామసభలు నిర్వహించి సాగుకు యోగ్యం కానీ భూముల వివరాలు చదివి వినిపించి వెబ్ సైట్లో పొందుపరచాలని అడిషనల్ కలెక్టర్ ప్రతిమ సింగ్ సూచించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో అయ్యప్ప, ఏవో రవినాథ్, ఆర్ఐలు, రామకృష్ణ, మురళీకృష్ణ, ఏఈవోలు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రూప్-2 పరీక్ష ‘కీ’ విడుదల

హైదరాబాద్, జనవరి 17 తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీజీపీఎస్సీ) గత డిసెంబరు 15, 16 తేదీల్లో నిర్వహించిన గ్రూప్-2 రాత పరీక్ష ‘కీ’ని శుక్రవారం విడుదల చేసింది. నాలుగు సెషన్లలో జరిగిన నాలుగు ప్రశ్నపత్రాల ప్రిలిమినరీ ‘కీ’తో పాటు మాస్టర్ ప్రశ్న పత్రాలను కమిషన్ వెబ్‌సైట్ (%ఱషఱ్.ంఙూంఎ.్ౕరశీజ.ఱఅ%)లో అందుబాటులో ఉంచినట్లు కమిషన్ కార్యదర్శి ఇ.నవీన్ నికోలస్ ఓ ప్రకటన లో తెలిపారు. అభ్యంతరాలు ఏమైనా ఉంటే అభ్యర్థులు లాగిన్ అయి ఆంగ్లంలో సమర్పించాలని, అభ్యంతరాలతోపాటు వాటిని రుజువు చేసే ఆధారాలను కూడా సమర్పించాలని సూచించారు. ఈ నెల 18 నుంచి 22వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు ‘కీ’పై అభ్యంతరాలను సమర్పించాలని తెలిపారు. ఈ-మెయిల్ లేదా వ్యక్తిగతంగా సమర్పించే విజ్ఞప్తులను పరిగణనలోకి తీసుకోబోమని స్పష్టం చేశారు.

## సంక్రాంతి రద్దీ వేళ మరిన్ని ప్రత్యేక రైళ్లు.. పూర్తి వివరాలు




సంక్రాంతి రద్దీ దృష్ట్యా తెలుగు రాష్ట్రాల్లోని పలు ప్రాంతాల మధ్య దక్షిణ మధ్య రైల్వే పలు ప్రత్యేక రైళ్లను నడుపుతోంది. వీటికి అదనంగా మరో 8 ప్రత్యేక రైళ్లను పలు ప్రాంతాల మధ్య నడపనున్నట్లు శుక్రవారంనాడు ప్రకటించింది. కాకినాడ టౌన్ %-% చర్లపల్లి ప్రత్యేక రైలు (నెం.07215)ను జనవరి 18న నడపనుంది. అలాగే నర్సాపూర్ %-% చర్లపల్లి ప్రత్యేక రైలును జనవరి 19న, విశాఖపట్నం %-% చర్లపల్లి ప్రత్యేక రైలును జనవరి 18న రెండు సర్వీసులు, 19 తేదీన ఒక సర్వీసు, చర్లపల్లి %-% విశాఖపట్నం ప్రత్యేక రైలును జనవరి 19, 20 తేదీన నడపనుంది. చర్లపల్లి %-% భువనేశ్వర్ ప్రత్యేక రైలును జనవరి 19న రైల్వే శాఖ నడపనుంది.

ప్రత్యేక రైళ్లు ఆగే రైల్వే స్టేషన్లు

కాకినాడ టౌన్ %-% చర్లపల్లి ప్రత్యేక రైలు సామర్లకోట, రాజమండ్రి నిడదవోలు, తణుకు, భీవరం టౌన్, ఆకివీడు, కైకలూరు, గుడివాడ, రాయనపాడు, ఖమ్మం, డోర్నకల్, మహబూబాబాద్, వరంగల్, కాజీపేట్, జనగామ స్టేషన్లలో ఆగనుంది.నర్సాపూర్ %-% చర్లపల్లి ప్రత్యేక రైలు పాలకొల్లు, భీమవరం జంక్షన్, భీమవరం టౌన్, ఆకివీడు, కైకలూరు, గుడివాడ, రాయనపాడు, ఖమ్మం, వరంగల్, కాజీపేట్, జనగామ స్టేషన్లలో ఆగనుంది.

విశాఖపట్నం %-% చర్లపల్లి మధ్య నడిచే ప్రత్యేక రైళ్లు దువ్వాడ, అనకాపల్లి, ఎలమంచిలి, తుని, అన్నవరం, సామర్లకోట, రాజమండ్రి, నిడదవోలు, తాడేపల్లిగూడెం, ఏలూరు, విజయవాడ, గుంటూరు, సత్తెనపల్లి, పిడుగురాళ్ల, నడికుడి, మిర్యాలగూడ, నల్గొండ స్టేషన్లలో ఆగనున్నాయి.

చర్లపల్లి %-% భువనేశ్వర్ ప్రత్యేక రైలు నల్గొండ, మిర్యాలగూడ, గుంటూరు, విజయవాడ, తాడేపల్లిగూడెం, నిడదవోలు, రాజమండ్రి, సామర్లకోట్, దువ్వాడ, విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం రోడ్, పలాస, బ్రహ్మపూర్, బలుగాన్, ఖర్దా రోడ్ స్టేషన్లలో ఆగనుంది.

Printed published and owned by Godishala Somaiah published from # 15-76,Medipally, Ghatkesar,Ranga reddy,Dist,Printed at Sri SehaSai Printers,IDA BalaNagar, Hyderabad,Editor : Godishala Somaiah,email:nhnews24@gmail.com,ph 9912580066,RNI APTEL/2012/45237..